Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 84 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 24 మార్చి 2025





■ఎంఎస్ఎంఈ పాలసీ 2024తో పారిశ్రామికవేత్తలకు రాయితీలు ■దావోస్ పర్యటనతో 14,900 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు ■ఈ ఏడాది పరిశ్రమల శాఖకు 3,527 కోట్ల నిధులు ■ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు

# పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా తెలంగాణ

**హైదరాబాద్,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా మారుతోంది. 2050 నాటికి తెలంగాణ రాష్ట్రం అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే లక్ష్యంతో మెగా మాస్టర్ ప్లాన్–2050 పాలసీని ప్రభుత్వం రూపొందించింది. హైదరాబాద్ ఒక్క చోటే పారిశ్రామిక ప్రగతి కేంద్రీకృతం కాకుండా,పారిశ్రామిక వికేంద్రీకరణ జరిపి తెలంగాణలోని అన్ని ప్రాంతాలు, హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందాలన్నది ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను ఐటీ, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్టట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, మెటల్ వేర్, చేనేత, ఆభరణాల తయారీ మొదలైన క్లస్టర్లను ఏర్పాటు చేసి, పరిశ్రమలనుఅభివృద్ధి పరచడానికి కావలసిన అన్ని చర్యలు చేపడతున్నారు. అంతేకాకుండా హైదరాబాద్, వరంగల్ పారిశ్రామిక కారిడార్ ను ఎన్‌హెచ్ 163 కి ఇరువైపుల ఏర్పాటు చేయనున్నారు.ఈ ఏడాది జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్‌లో జరిగిన వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని, ప్రపంచ పారిశ్రామికవేత్తలను కలిసి వారిని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించారు. దీంతో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, డిఫెన్స్ , డాటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి కీలక రంగాల్లో ఉన్న 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు ఒక లక్ష డెబ్బై ఎనిమిది వేల కోట్ల రూపాయలు (1.78 లక్షల కోట్లు) పెట్టుబడుల వివరాలు 2లో

# ఎన్నికలకు ముందు రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్లు రద్దు అంటూ దుష్ప్రచారం

● ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయమంటూ గగ్గోలు
● కేంద్రంపై ఈ తరహా దుష్ప్రచారం దుర్మార్గమన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):**గడచిన పార్లమెంటు ఎన్నికలకు ముందు బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లను రద్దు చేస్తాదంటూ పెద్ద ఎత్తున మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్, తదితర ప్రతిపక్షాలు ఇప్పుడు డీలిమిటేషన్ చేపడితే దక్షిణ భారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ సరికొత్త కుట్రలకు తెరలేపారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం జరిగిందని, అవేవీ ఫలించకపోవడంతో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ముందు పెట్టి ఇప్పుడు డీలిమిటేషన్ అంశంపై దుర్మార్గపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, డిఎంకె, కమ్యూనిస్టు పార్టీలు ఉత్తర– దక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.దక్షిణాది రాష్ట్రాల ప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్న ఆయన భవిష్యత్తులోనూ చేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ ఎన్‌డిఏ మిత్రపక్షంగా అధికారంలో ఉందని, కర్ణాటకలోనూ పార్టీ బాగా పుంజుకుందని, తమిళనాడులో కూడా తమ పార్టీ విజయావకాశాలను మెరుగుపర్చుకుంటుందని అన్నారు. దక్షిణాదిలో తమ పార్టీకి ప్రజల నుంచి సానుకూల వాతావరణం అవసరమైనప్పుడు డీలిమిటేషన్ పేరుతో తామెందుకు అన్యాయం వివరాలు 2లో

# డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

●నేడు గ్రాంట్ల అభ్యర్ధనలపై సిఎం ప్రతిపాదనలు
●శాసనసభలో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు



**హైదరాబాద్,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గాల పునర్విభజన విధానంపై రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ ఆందోళన చేస్తున్న నేపధ్యంలో రాష్ట్రప్రభుత్వం సోమవారం డీ లిమిటేషన్‌పై తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందంటూ ఇటీవల చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి ఇరు పార్టీల నేతలు హాజరై తమ గళం వినిపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీ లిమిటేషన్ పై ప్రవేశ పెట్టనున్న తీర్మానాన్ని శాసనసభలో ఆమోదించనున్నట్లు సమాచారం. కాగా శాసనసభ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు 2025 26 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్ధనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనలు వివరాలు 2లో




# సూర్యాపేటలో రోడ్డు ప్రమాదం..

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

**సూర్యాపేట,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** సూర్యాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. చివ్వెం మండలం బీబీగూడెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. ఆర్టీసీ బస్సు–కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు వారి ఎనిమిదేళ్ల కూతురు ప్రాణాలు కోల్పోయింది. మృతులను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్, రేణుక, రితికగా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు : కేటీఆర్



**హైదరాబాద్,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అయోధ్య తలంబ్రాల పేరుతోటి రేషన్ బియ్యం పంచి మొన్న ఎలక్షన్‌లల్ల ఒక్కసారి గెలిచింద్రని ఎద్దేవా చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న సెంటిమెంటు పూసి మాయ జేసింద్రు తప్పితే.. తెలంగాణల వాళ్ల ఆటలు ఎన్నడూ సాగలే అన్నారు.'బండి సంజయ్‌ని తెలంగాణకు ఏం జేసింద్రని అడిగితే ఏం జెప్తడు. ఏం జెప్పడు. ఎందుకంటే ఆయనకు ఏ తెల్వదు. ఆయనకు ఒక్కటే తెలుసు. ఏందది మసీదు కూలగొడ్దాం. అండ్ల శవం దొరికితే మీది, శివం దొరికితే మాది అంటడు. అదొక్కటే తెలుసాయనకు. లేదంటే అన్నా ఇయ్యాలేం వారమే, రేపేం వారేమే, ఎల్లుండే వారమే అని అడుగుతడు. అంతే తప్ప వాళ్లు ఓ బడి తెచ్చింది లేదు, ఓ గుడి కట్టింది లేదు' అని కేటీఆర్ విమర్శించారు.'ఒక ఓటు ద్వారా తప్పుడు పాలకులను ఎన్నుకున్నందుకు ఐదేళ్ల శిక్ష పడింది. ఇగనైనా మనం మేలుకోవాలి. మంచి పాలకులను ఎన్నుకోవాలె. బీఆర్ఎస్‌ను ఓడగొట్టడానికి కాంగ్రెస్ పార్టీ అసూయ, ద్వేషం, ఆశ అనే మూడు ప్రయోగాలు చేసింది. స్థానిక నాయకత్వం మీద అసూయ నింపింద్రు. కేసీఆర్ మీద ద్వేషం పెంచింద్రు. ఓటర్లకు తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, పెన్షన్‌ల రెట్టింపు అని ఆశ పెట్టింద్రు. వివరాలు 2లో



# వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

- కానీ భారత్ ప్రథమం ఎల్లప్పుడూ
- యుఎస్‌తో బిటిఎపై విదేశాంగ మంత్రి జైశంకర్

**ముంబయి,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు ప్రధాన సంప్రదింపుల్లో పాల్గొంటున్నదని, వాటిలో ఒకటి యునైటెడ్ స్టేట్స్‌తో అని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ముంబయిలో 'బిజినెస్ టుడే మైండ్ష్ 2025' సదస్సులో చెప్పారు. 'ప్రపంచ ఆర్థిక వ్యవహారాల సంప్రదింపుల సంగతికి వచ్చినప్పుడు వాణిజ్య ఒప్పందాలు ఎల్లప్పుడూ ప్రధాన స్థానం ఆక్రమిస్తుంటాయి. వివరాలు 2లో

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

● ఇజ్రాయెల్ దాడిలో హమాస్ కీలక రాజకీయ నేత హతం ● హమాస్ రాజకీయ నాయకుడు సలాహ్ అల్‌బర్దావిల్, ఆయన భార్య హతం ● బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఆక్రమిస్తామని హెచ్చరిక ● తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక



**దైర్ అల్‌బలాహ్ (గాజా స్ట్రిప్),మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్న కారణంతో హమాస్‌పై వరుస దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ తన జోరును మరింత పెంచింది. తాజాగా శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత దక్షిణ గాజా స్ట్రిప్ పరిధిలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్‌కు చెందిన కీలక రాజకీయ నాయకుడు, అక్టోబర్ 7 నాటి ఊచకోత వివరాలు 2లో



# ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

**అచ్చంపేట,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ డీ–1, డీ–2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి–వాటరింగ్‌ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు.

## వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

(మొదటి పేజీ తరువాయి)

ఇది ఇప్పుడు మరింతగా ఉన్నది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించి తీరాలి. ప్రస్తుతం మేము ముఖ్యంగా మూడు ప్రధాన సంప్రంపుల్లో ఉన్నాం యూరోపియన్ యూనియన్ (ఇయు), యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎలు), యునైటెడ్ స్టేట్స్ (యుఎస్) ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై చర్చలు సాగుతున్నాయి. ఈ వారమే మేము న్యూజిలాండ్‌తో కూడా సంప్రదింపులు ప్రారంభించాం.మరి కొన్ని కూడా జరగబోతున్నాయి' అని మంత్రి తెలియజేశారు. ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరించిన తరువాత భారత్ ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. సునిశిత టెక్నాలజీలను భారత్ పొందే విషయంలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని జైశంకర్ చెప్పారు. 'భారత్ ప్రథమం' విధానాన్ని తాము అనుసరిస్తామని జైశంకర్ మరొకసారి చెప్పారు. 'వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ విషయంలో భారత్ ప్రథమం దృక్పథంతో ముందుకు సాగుతాం. ఈ సంబంధాల్లో ఇప్పటి వరకు అందుకోని సామర్థ్యాలను సాధించే అవకాశం గురించి కూడా ఆలోచనలు ఉంటాయి.ఇంతకు ముందు మా ఎఫ్‌టిఎలలో చాలా వరకు ఆసియా ఆర్థిక వ్యవస్థలతో ఉన్నాయి. వాటిలో అనేకం పోటీ లక్షణంతో ఉన్నాయి. గల్ఫ్, పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలతో సంప్రదింపుల ద్వారా సమతూకం సాధించడం ఆర్థికంగా లాయకీ కావడమే కాకుండా వ్యూహాత్మకం కూడా' అని మంత్రి వివరించారు. పరస్పవర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందానికి వచ్చేందుకు 'వివిధ స్థాయిల్లో' యుఎస్ ప్రభుత్వంతో భారత్‌తో సంప్రదింపులు సాగిస్తూనే ఉంటుందని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) అధికార ప్రతినిధి రణ్‌ధీర్‌జైశ్వాల్ శుక్రవారం తెలియజేశారు.

## మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణలో పురోగతి

**- మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉంది**

**- కేంద్ర న్యాయ శాఖ మంత్రి మేఘ్వాల్**

**ఇంఫాల్,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణ ప్రక్రియలో పురోగతి సాధించినట్లు, మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఆదివారం చెప్పారు. మణిపూర్ హైకోర్టు 12వ వార్షికోత్సవం సందర్భంగా ఇంఫాల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమం అనంతరం మేఘ్వాల్ విలేకరులతో మాట్లాడారు. 'ప్రశాంతత పునరుద్ధరణ ప్రక్రియలో మేము పురోగమించాం. ఈ విషయమై మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించి, శాంతి పునరుద్ధరణ ఆవశ్యకత గురించి నొక్కిచెప్పాం.అతిత్వరలో రాష్ట్రంలో తిరిగి శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిబద్ధమై ఉంది' అని మంత్రి తెలిపారు. హైకోర్టు వార్షికోత్సవ సభలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ, 'మణిపూర్‌లో ప్రస్తుత శాంతి పునరుద్ధరణ ప్రక్రియ వేగం పుంజుకోవాలని ప్రార్థిస్తున్నాను. దీని వల్ల రాష్ట్రం పురోగమించి, వికసిత్ భారత్‌కు తోడ్పడగలదు' అని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జస్టిస్ వర్మ నివాసంలో నగదు స్వాధీనం వివాదంపై విలేకరుల ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి సమాధానం ఇస్తూ 'సుప్రీం కోర్టు ఆ వ్యవహారాన్ని దర్యాప్తు చేస్తోంది%ఁ% కమిటీ నివేదిక రానివ్వండి%ఁ% ఆ తరువాత మాట్లాడతాం' అని చెప్పారు.జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ప్రతినిధివర్గం మణిపూర్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్నది. శనివారం వారు సహాయ శిబిరాలను సందర్శించి, అంతర్గత నిర్వాసితులతో సంభాషించారు. ఆ ప్రతినిధివర్గం చురాచంద్‌పూర్ జిల్లా లమ్కాలో మినీ సెక్రటేరియట్‌లో న్యాయ సేవల శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని, న్యాయ సహాయ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభించింది. మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణకు సంఘటితంగా కృషి చేయవలసిందిగా ప్రజలకు జస్టిస్ గవాయ్ విజ్ఞప్తి చేశారు. ఈ ఈశాన్య రాష్ట్రంలో 'ప్రస్తుత సంక్లిష్ట దశ' కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సాయంతో త్వరలోనే పరిసమాప్తం కాగలదనే ఆశాభావాన్ని జస్టిస్ గవాయ్ వ్యక్తం చేశారు.



## పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది పెట్టుబడుల విలువ నాలుగు రెట్లు ఎక్కువ. అమెరికా, సౌత్ కొరియా, సింగపూర్ దేశాల పర్యటనలో ముఖ్యమంత్రి మరో 14,900 కోట్ల రూపాయలు పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. దీంతో పారిశ్రామిక రంగానికి ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసింది. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 2543 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఈ సారి పరిశ్రమల శాఖకు ఈ బడ్జెట్ లో 3,527 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు.అదనంగా రూ.984 కోట్లను పెంచారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ) ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ఎంఎస్‌ఎంఈ పాలసీ 2024ను తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఈల అభివృద్ధి కోసం నాలుగు వేల కోట్ల రూపాయలు (4,000 కోట్లు) ఖర్చు చేసి, 25,000 కు పైచిలుకు కొత్త ఎంఎస్‌ఎంఈపరిశ్రమలను స్థాపించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పాలసీతో స్వయం సహాయక బృందాలు, ఎంఎస్‌ఎంఈ లుగా మారేందుకు అన్ని దశల్లో సహాయం అందించనున్నారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐ.టి ఆధారిత సేవలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సేవా రంగం అభివృద్ధికి దోహదపడే సానుకూల ప్రభుత్వ కీలక నిర్ణయాల ఫలితం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి రంగం గత సంవత్సరంగా ఎంతో అభివృద్ధి చెందింది. కృత్రిమ మేథ, బ్లాక్ చైన్ వంటి కట్టింగ్ ఎడ్జ టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునిక ప్రక్రియల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. యుఎస్ఏ, యుకె, నెదర్లాండ్స్, మలేషియాతో పాటు దాదాపు 100 దేశాల కంపెనీ యజమానులు, ఏఐ నిపుణులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో సహా 10,000 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరయ్యారు. ఫ్యూచర్ సిటీలో అంతర్భాగంగా 200 ఎకరాల్లో ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నారు. ఈ ఏఐ సిటీ ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజ కంపెనీలకు కేంద్రంగా మారనుంది. గూగుల్ కంపెనీ ఇక్కడ ఏఐ ఆధారిత యాక్సిలరేటర్ సెంటర్ ను నెలకొల్పేందుకు సిద్ధంగా ఉంది.పారిశ్రామిక ప్రోత్సాహకాలు : నూతన పారిశ్రామిక పార్కుల్లో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామికవేత్తలకు, 15 శాతం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేటాయించాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 50 లక్షల రూపాయల పరిమితికి లోబడి50 శాతం వరకు భూమి ధరలో రాయితీని ఇస్తుంది. అదనంగా ప్రైవేట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల అభివృద్ధిని ప్రోత్సహించడానికిప్రభుత్వం స్టాంప్ డ్యూటీ తగ్గింపులు, విద్యుత్ వినియోగ చార్జీలు, భూమి ధర రాయితీలను అందించనున్నారు. ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి, పాలసీలో మూలధన పెట్టుబడి రాయితీ పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. అలాగే రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఔషధాల తయారీ కంపెనీలకు, బయోటెక్ , లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పడనుంది. యాంటీ బయాటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మో టిక్స్ సంబంధితఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యత ఉంటుంది.

## ఎన్నికలకు ముందు రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్లు రద్దు అంటూ దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని ప్రశ్నించారు. అలా అన్యాయం చేయడం వల్ల ఇంకా తామే నష్టపోతామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీకి ఇటువంటి ఆలోచన ఏదీ లేదని, కోరి నష్టాన్ని తామెందుకు తెచ్చుకుంటామని చెప్పారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటకలో, తెలంగాణలో గెలిచేలా, తమిళనాడులో మరింత పట్టు సాధించేలా అంకితభావంతో పని చేస్తున్నామని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికలతో పాటు, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రజలు బీజేపీకి మద్దతుగా తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు.

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల అసలు రంగు ఇప్పుడు బయటపడింది...** పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై చెన్నై వేదికగా జరిగిన సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీపడి మాట్లాడటం చూస్తుంటే వారి అసలు రంగు బయటపడిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రెండు పార్టీలు ఒకే వేదికపై ఒకే అంశంపై కలిసి పని చేయడం, మాట్లాడడం చూస్తుంటే ఆ పార్టీల మధ్య స్నేహం ఉందన్న అంశం ప్రజలకు వెల్లడైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాత బంధం బయటపడిందని చురకలు వేశారు. దేశంలో లేని సమస్యను సృష్టించి, బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ రెండు పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజనపై ఇప్పటివరకు పార్లమెంటులో లేదా కేబినెట్లో ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు.కానీ, అవకాశవాద పార్టీలు దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తూ దిగజరారుడు రాజకీయాలకు తెరలేపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపిస్తున్నాయని విమర్శించారు. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదనే రాజకీయ కుట్రతోనే కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేస్తుందని, డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చే జరగలేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాది ప్రజల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్న ఆయన దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని ప్రచారం చేయడం సరికాదంటూ హితవు పలికారు. చెన్నైలో జరిగిన సమావేశానికి మరెందుకో ఎంఐఎంను తీసుకెళ్లలేదని ఎద్దేవా చేశారు.

**హామీలపై దృష్టిపెట్టండి..** ఎన్నిలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంపై దృష్టి పెట్టాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఆరు గ్యారంటీల గురించి ప్రజలు ఎదురు చూస్తున్నారని వాటి అమలుపై దృష్టిపెడితే బాగుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలిపారు. ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలి గానీ, ఇంకా ఏమీ మొదలు కాని డీలిమిటేషన్ పేరుతో కేంద్రంపై విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. అసలు డీలిమిటేషన్ జరగాలంటే ముందుగా జనాభా లెక్కల సేకరణ జరగాలని, పార్లమెంటులో చట్టం చేయాలంటే మేధావులు, రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఇందులో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్న సంగతి చెన్నై సమావేశానికి వెళ్లిన వారికి తెలియకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ చేస్తున్న ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొంటామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు డీలిమిటేన్‌పై ఏమైనా చట్టాలు ఉన్నాయంటే అవి కాంగ్రెస్ హయాంలో చేసినవేనని గుర్తు చేశారు. కేవలం తమిళనాడులో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్టాలిన్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇప్పుడు డీలిమిటేషన్ నాటకానికి తెరలేపారని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ, మజ్లిస్ పార్టీలు ఒక్కటైనా తెలంగాణ ప్రజల మద్దతుతో ఆ మూడు పార్టీలను సమర్థవంతంగా బీజేపీ ఎదుర్కొంటుందన్నారు.

## బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

వాళ్ల ప్రయోగాలు ప్రజలపై పనిచేయడంలో ప్రజల తప్పు లేదు. మన తప్పే ఉంది. కేసీఆర్ ప్రజలకు చెప్పమన్నది మనం సరిగ్గా చెప్పుకోలేకపోయినం.' అని అన్నారు.'కేసీఆర్ హయాంలో దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ ఇవాళ కాంగ్రెస్ పాలనలో ఆగమైతున్నది. తెలంగాణను కాపాడుకోవాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలె. ఏప్రిల్ 27 తర్వాత కొత్తగా మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించుకుందాం. కమిటీలను నిర్మించుకుందాం. కమిటీల్లో ప్రజల మధ్య ఉండే నాయకులకు చోటు కల్పిద్దాం. ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ ఎట్ల అన్యాయం చేసినయో వివరించేలా మన నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలె. అందుకోసం అన్ని జిల్లా కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు పెట్టుకుందాం. ఒకవేళ రేవంత్‌రెడ్డికి బుద్ధొచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తం. ఈ సారి కరీంనగర్‌లోని 13 స్థానాల్లో గులాబీ జెండా ఎగిరేలా పనిచేద్దాం. పార్టీకి టికెట్ ఇచ్చిన అభ్యర్థి వెంటే క్యాడర్ నడువాలి. వ్యక్తిగత కక్షలకుపోతే అవతలి అభ్యర్థికి లబ్ధి జరుగుతది. 2028లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేద్దామని శపథం చేద్దాం.' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఏప్రిల్ 2న జంతర్ మంతర్ వద్ద బిసి పోరుగర్జన

**● పార్లమెంటులో బిసి రిజర్వేషన్ బిల్లులు ఆమోదించాలి: జాజుల శ్రీనివాస్ గౌడ్**



**హైదరాబాద్,మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిసి బిల్లులను ఆమోదించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిసి బిల్లు చట్టబద్ధతకు సహకరించిన బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో కూడా ఈ బిల్లుకు ఆమోదం పొందేందుకు కూడా తగిన సహకారం అందించాలని కోరారు. పోరాటం గల్లీలో ముగిసింది, ఇక ఢిల్లీలో చేపడుతున్నామని ప్రకటించారు. బిసి ముస్లింలను సాకుగా చూపించి బిల్లును ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యోచిస్తోందని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.ఒకవేళ పెండింగ్‌లో పెడితే కేంద్ర ప్రభుత్వానికి బిసి సత్తా చూపిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లుకు మద్దతునిచ్చిన బిజెపి ఢిల్లీలో ఇవ్వమని అంటున్నారని, రెండు నాల్కల ధోరణి ఎందుకని ఆయన ప్రశ్నించారు. మహిలా బిల్లులో బిసి మహిళలకు ఎందుకు కెటాయించడం లేదని ప్రశ్నించారు. ఏప్రిల్ 2లోగా పార్లమెంటులో బిసి బిల్లును ఆమోదించాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షలాది మంది బిసిలతో పోరు గర్జన నిర్వహిస్తామని హెచ్చరించారు. 29 రాష్ట్రాల నుండి లక్షలాది మందితో బిసి దండు ఢిల్లీని ముట్టడించబోతోందన్నారు. కేంద్రం ద్వంద్వ విధానాలు పాటిస్తే అక్కడ అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఛలో ఢిల్లీ పోస్టర్లను జాజుల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేశ్ చారి, కనకాల శ్యామ్ కురుమ, మణిమంజరి, సాగర్, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టనున్నారు. పురపాలన, పట్టణాభివృద్ధి కింద రూ. 16436,69,65,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని కోరను న్నారు. అలాగే సాంఘీక సంక్షేమం కింద రూ. 35694, 29,95,000 సొమ్ము, గిరిజన సంక్షేమం కింద రూ. 15177,96,06,000 సొమ్ము, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కింద రూ.3590,77,83,000 సొమ్ము మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. ఐటి,పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమలు, వాణిజ్యం కింద రూ.2477,19,60,000 సొమ్ము, సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ల కింద రూ.774,15,69,000 సొమ్ము మంజూరు చేయాలని మంత్రి ప్రతిపాదిస్తారు.అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ కింద రూ. 10333,12,96,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అలాగే గ్రామీణాభివృద్ధి కింద రూ. 13741,43,000, మహిళా శిశు, వికలాంగుల సంక్షేమం కింద రూ. 2792,07,09,000 సొమ్ము ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెనుకబడిన తరగతుల సంక్షేమం కింద రూ. 11405,31,12,000 మించిన సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అనంతరం 2025 తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) బిల్లును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిస్తారు. అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో పాటు) మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క దనసరి తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లును పరిశీలనలోకి తీసుకుని ఆమోదించాలని ప్రతిపాదిస్తారు.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

(మొదటి పేజీ తరువాయి)



సూత్రధాని సలాహ్ అల్‌బర్దావిల్ సహా కనీసం 19 మంది పాలస్తీనియన్లు హతమయ్యారు.హమాస్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ గ్రూప్ రాజకీయ కార్యాలయంలో సభ్యుడుగా ఉన్న బర్దావిల్, ఆయన భార్య మరణించినట్లు పాలస్తీనా మీడియా తొలుత వెల్లడించింది.ఆ తరువాత హమాస్ మీడియా సలహాదారు తాహెర్ అల్ నోనో కూడా సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని నిర్ధారించారు. బర్దావిల్, ఆయన భార్య వారి స్థావరంలో ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి దాడుల్లో మరణించినట్లు అల్ నోనో తెలిపారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన తొలి దశ కాల్పుల విరమణ ఉల్లంఘనకు గురైందంటూ ఇజ్రాయెల్ మళ్లీ కాల్పులతో విరుచుకుపడుతోంది. గత మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 400 మందికి పైగా మృతి చెందారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం మార్పులను హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలియజేశారు. కాగా, ఇజ్రాయెల్ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది.ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హమాస్ హెచ్చరించింది. కాగా, గురువారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 85 మంది మృతిచెందారు. బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఒక్కొక్కటిగా ఆక్రమిస్తామని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కాట్జ్ హమాస్‌ను హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా, హమాస్‌తో పొత్తు ఉన్న యెమెన్‌లోని ఇరాన్ మద్దతు ఉన్న తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై మరొక క్షిపణి ప్రయోగించారు. దీనితో వైమానిక దాడుల సైరన్లు మోగాయి. ఆ క్షిపణిని అడ్డుకున్నామని, ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం గురించిన సమాచారం ఏదీ లేదని ఇజ్రాయెలీ మిలిటరీ తెలియజేసింది.

# కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ డిమాండ్








**హనుమకొండ, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు, పెన్షనర్లకు ఇచ్చిన హామీ మేరకు, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ సమావేశం ఆదివారం వరంగల్ లోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన జరిగింది. 80 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం కార్యదర్శి నివేదికను, జిల్లా ఆర్థిక కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టగా, సుధీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు తమ సందేశంలో ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పెన్షనర్ల సమస్యలను సత్వరమే ప్రకటించాలని, ఆర్థిక పరిస్థితి నీ బూచి గా చూపి నిరాకరిస్తే ఉద్యమం ద్వారా సాధించుకోవడానికి పెన్షనర్లు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. అవసరమైతే ప్రస్తుతమున్న మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ కార్పొరేషన్ల కమిటీలు స్వచ్ఛందంగా తమ వేతనాల ను ఒక సంవత్సరం పాటు తీసుకోకుండా సహకరించాలని కోరారు. మార్చి 2024 నుండి ఇప్పటివరకు రిటైర్ అవుతున్న వారికి రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆ ప్రయోజనాలు అందించి ఆదుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు డి ఆర్/ డి ఎ లను బకాయిల తో మంజూరు చేయాలని, పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని జూలై 2023 నుండి ఆర్థిక లాభం తో వర్తింప చేయాలని కోరారు. మీరు మ్యానిఫెస్టోలో ప్రకటించిన డిమాండ్ లనే మేము కోరుతున్నామని, అంతకు మించి ఏమీ కోరాట్లేదని గుర్తు చేశారు. వేదిక పైన వున్న జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ వీరయ్య, యన్ సదానందం, యన్ రవీందర్ లు మాట్లాడుతూ.. పెన్షనరి ప్రయోజనాలు 10 నుండి 20 శాతం వరకు తీసుకొని కొందరికి విడుదల చేస్తున్నట్లు తెలుస్తున్నదని, అది వాస్తవమైతే న్యాయ పోరాటానికి కూడా వెనుకాడ మని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జి నరసింహా రాములు, సమావేశకర్త గా వ్యవహరించగా, కలవచెర్ల హనుమంత రావు తీర్మానాలు ప్రవేశపెట్టగా, చర్చలలో రవీందర్, మేడిశెట్టి సుధాకర్,కె కుమారస్వామి, ఎ భిక్షపతి,జ్యోతి రమణి, ఎ వనజ,కె సుధాకర్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో భగత్సింగ్ 94వ వర్ధంతి

● భగత్ సింగ్ త్యాగశీలత నేటి యువతకు మార్గదర్శనం కావాలి

● సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి





**కురవి,మార్చి 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** దేశం కోసం నాడు భగత్ సింగ్ చేసిన పోరాటం నేటి యువతకు మార్గదర్శనం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు సిపిఐ ఆధ్వర్యంలో భగత్సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం రాజ్ గురు సుకుదేవ్ లతో విప్లవ పంథాలో పోరాటాన్ని నడిపి, పార్లమెంటుపై పొగ బాంబు విసిరి దేశ ప్రజల స్వతంత్ర ఆకాంక్షను వెలిబుచ్చి, ఆంగ్లేయుల కుట్రలో భాగంగా 23 సంవత్సరాల వయసులోనే చిరునవ్వుతో ఓరి తాడును ముద్దాడి , యువతలో దేశభక్తిని రేకెత్తించిన మహోన్నత త్యాగశీలి భగత్ సింగ్ అని, నాటి నుండి నేటి వరకు యువతకు ఆదర్శప్రాయుడుగా స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న బుడం వెంకన్న దూది కట్ల సారయ్య బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, నిలిగొండ నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**మానకొండూర్,మార్చ్23(పీసీడబ్ల్యూ న్యూస్):**మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల జాతరలో ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గ్రామ మహిళలతో కలిసి బోనమెత్తారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్ద పట్నాలు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, పార్టీ నాయకులు ఆర్ తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,సునీల్ గౌడ్, గోపు శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే పండుగ రంజాన్ పండుగ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులతో రంజాన్ పండుగ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఇఫ్తార్ విందు పై సమీక్షించారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం,దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హిర ఫౌండేషన్ ద్వారా గ్రామీణ మస్జిద్‌ల ఇమాంలకు పండుగ బట్టలు, వంట సామగ్రి పంపిణీ...





**కరీంనగర్ జిల్లా మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మానవత్వమే అభిమతంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇస్లామిక్ సాంప్రదాయ విద్యను అందించడానికి, సేవలందిస్తుందని హిర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ అన్నారు. ఆదివారం నగరంలోని రేకుర్తి శేఖాన్ నగర్ లోని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ లో పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మారుమూల 120 పల్లెల్లో, గ్రామాల్లో (పస్మాంద్దా ఇలాఖా) మస్జిద్లలో పని చేస్తున్న ఇమామ్లకు కుటుంబ సమేతంగా నూతన దుస్తులు, నెలకు సరిపడా వంట సామాగ్రి హిర ఫౌండేషన్ ద్వారా అందించమన్నారు. గత 19 సంవత్సరాలుగా శ్రీకారం చుట్టిందన్నారు. పవిత్ర రంజాన్ మాసం దాన, ధర్మలా మాసమని, ధనికులపై పేదలకు హక్కు కల్పించిన ధర్మం ఇస్లాం మాత్రమే నన్నారు. ఈనెలలో ఉపవాస దీక్షలు పాటించే ఏవ్యక్తి కైనా మంచి నీళ్లు, ఖార్జుర, వంట సామగ్రి రూపంలో సాయం అందించే వారికి సైతం ఉపవాస దీక్షలు పాటించినంత పుణ్యం లభిస్తుందని మహానియ మహమ్మద్ ప్రవక్త సల్లలలాహు అలైహి వసల్లం సెలవిచ్చారని చెప్పారు. ఏటా రంజాన్ మాసం సందర్భంగా, గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న మస్జిద్ ఇమాంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హిర ఫౌండేషన్ కరీంనగర్ ఈబృహత్తర కార్యక్రమాన్ని దాతల సహకారంతో చేపట్టడం, తమకు ఈ పుణ్య కార్యంలో బాగస్వామ్యులు చేయడం సంతోషాదాయకమన్నారు. హీర ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ నగర మున్సిపల్ డివిజన్లతో పాటు ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పల్లెల్లో సుమారు1400 కుటుంబాల్లో రంజాన్ వంట సామాగ్రి కిట్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు, పెద్ద ఎత్తున జకాత్, సదా?త్, అతియా, ఫిత్రాల రూపంలో విరాళాలు అందించి మారుమూల ప్రాంతాల్లో నివసించే పేదలకు సాయం అందించే యజ్ఞం లో బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9346355306ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ అహ్మద్ నియాజీ, హాఫిజ్ ఫరీదోద్దీన్, కలీం షరీఫ్, ముఖరం, రాఫె, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# రసమయిపై సీపీకి సురక్షా, అంకిత్ ఆస్పత్రి ఎండీల ఫిర్యాదు



**కరీంనగర్,మార్చి23(పీసీడబ్ల్యూ న్యూస్):** తమ ఆసుపత్రులపై నిరాధారమైన ఆరోపణలు చేసిన మాజీ ప్రజాప్రతినిధి రసమయి బాలకిషన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భూపాలపల్లి, జమ్మికుంట సురక్షా ఆస్పత్రుల ఎండి హరి ప్రసాద్ రెడ్డి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఎండి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ ఆదివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.ఈ నెల 16న తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమ్మికుంట, భూపాలపల్లి ప్రాంతాల్లోని సురక్షా హాస్పిటల్, హైదరాబాద్‌లోని అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌పై రసమయి తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. మా ఆస్పత్రుల పై ఎలాంటి నిర్ధారిత ఆధారాలు లేకుండానే, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అక్రమంగా ఎల్.ఓ.సీలు ఇప్పించి ఆర్థిక ప్రయోజనం పొందేలా చేసినట్టు అభియోగాలు మోపారని పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్స్ కు మాత్రమే ఎల్ఓసీలు మంజూరు చేస్తోందని, ఏ ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు ఎల్ఓసీలు ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. సురక్షా హాస్పిటల్, అంకిత్ హాస్పిటల్ లో ఎల్ఓసీ కింద ఏ ఒక్క రోగికి కూడా చికిత్సలు అందించడం జరగలేదని,ప్రభుత్వ ఖజానా నుంచి ఎల్.ఓ.సీ ద్వారా మా ఆస్పత్రులు ఎలాంటి డబ్బులు తీసుకోవడం జరగలేదని వారు వివరించారు.వాస్తవాలు ఇలా ఉండగా, రసమయి బాలకిషన్ మా ఆస్పత్రులపై ఉద్దేశపూర్వకం గా తప్పుడు ఆరోపణలు చేసి మా ఆస్పత్రుల ప్రతిష్టను దిగజార్చారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆసుపత్రులపై చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపించాల్సిందిగా బహిరంగ లేక విడుదల చేసినప్పటికీ సదరు మాజీ ప్రజా ప్రతినిధి అందించలేదని, తాము ముందుగానే ప్రకటించినట్టుగా కరీంనగర్ లోని అక్షయ మీటింగ్ హాల్ లో వేచి ఉన్నప్పటికీ సదరు ప్రజా ప్రతినిధి గాని, ఆయన తరఫున గాని ఎవరూ ఎక్కడికి రాకపోవడంతో రసమయి ఆరోపణలు నిరాధారమైనవిగా భావిస్తూ తగు చర్యల కోసం ఫిర్యాదు చేస్తున్నట్టు హరి ప్రసాద్ రెడ్డి కవ్వంపల్లి అనూరాధ పేర్కొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు

- బిసి హక్కుల సాధన సమితి నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్



**నర్సంపేట, మర్చి 23,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద ఈరోజు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు బీసీ సాధన సమితి నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి చింతకాయల కుమారస్వామి మాట్లాడుతూ బీసీల కోసం అహర్నిశలు కృషిచేసిన భగత్ సింగ్ రచనను అధ్యయనం చేయాలని స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో పోరాటం చేశారని రానున్న ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ ల కోసం పోరాటం చేసిన భగత్ సింగ్ సేవలను మరవలేమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆకారపు మోహన్, పంజాల రమేష్, ఓర్స్ సాంబయ్య, అక్క పెల్లి రమేష్, గిరగాని సాంబయ్య, వెంకన్న, రజిత, సునీత పాల్గొన్నారు

# రెండు కోట్లతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**రేగొండ, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈరోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రెండు కోట్ల తో శంకుస్థాపన చేసి అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రాంగణంలో కా కేజీలు. టాయిలెట్స్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో NSR సంస్థల అధినేత సంపత్ రావు. భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ గుంటోజు కిష్టయ్య. ఇప్ప కాయల నరసయ్య. కోలేపాక సాంబయ్య. కనకం రమేష్. కోసరి నరేందర్. మేకల మైస బిక్షపతి.బొడిగ భాస్కర్. వీరబ్రహ్మం. వావిలాల రమేష్. యూత్ అధ్యక్షులు కోయిల క్రాంతి. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభం చేసిన బిజెపి నాయకులు

**గంగాధర, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామం లో 2నెలల క్రితం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు గ్రామం లోని ఎల్లమ్మ టెంపుల్ ను సందర్శించినప్పుడు టెంపుల్ వరకు రోడ్డు కావాలని సంజయ్ అన్నని గ్రామస్తులు కోరగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం 20లక్షల నిధులు విడుదల చేసి ఈ రోజు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగింది. ఈ రోడ్డు పనులు పరిశీలించడానికి బిజెపి నాయకులు వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామానుజం అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాజీ మండల అధ్యక్షుడు కోలా అశోక్ మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు మండల దళిత మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్ మరియు గాలిపెల్లి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన నాయకులు



**గంగాధర మార్చి 23 (పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి కొడిమ్యాల మండలంలో ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొడిమ్యాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన నాయకులు ఇట్టి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి నాగయ్య**



**ఓదెల: మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులకు గత ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘము సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి నాగయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు పరి శుభ్రంగా, సస్యశ్యామలంగా ఉన్నాయంటే గ్రామ పంచాయతీ కార్మికులు నిరంతరం శ్రమిస్తుంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి జనవరి నెల నుండి పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తామని చెప్పిన అమలు కాలేని పరిస్థితి ఉందని అన్నారు. పంచాయతీ కార్మికుల జీవితాలు చాలా దుర్భరంగా మారిందని, ఈనెల 25వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్నివిజయవంతంచేయగలరనిఓప్రకటనలో తెలిపారు.

## పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక పూజలు...





**తిమ్మాపూర్,మార్చి23(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి బోనాల జాతరలో ఆదివారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నందగిరి రవీంద్ర చారి, కాలువ మల్లేశం,కొత్త తిరుపతిరెడ్డి, కొండలరావు,బుదారపు శ్రీనివాస్, పోలు రాము, ఎల్లారెడ్డి, రమేష్, తమ్మన వేణి రమేష్ కుమార్ యాదవ్, బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు..

**కరీంనగర్ టౌన్ మార్చి 23(పిసి డబ్ల్యూ న్యూస్):** షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లో షాహిద్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, 23ఏళ్లకే బ్రిటీష్ పాలకులను ఎదిరించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్ ను ఉరితీశారని అన్నారు. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఎం.కె ముతహర్, ఎ.రాజు, సీనియర్ జేపీసీ నాయకులు కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మంగపేట మసీదుకు మైకు సౌండ్ సిస్టం కానుకగా ఇచ్చిన కొత్త జైపాల్ రెడ్డి



**గంగాధర మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మంగపేటలోని మజీద్ కు మైక్ సౌండ్ సిస్టమ్ కానుకగా ఇచ్చిన కొత్త జయపాల్ రెడ్డి గారు...గంగాధర మండలంలోని మంగపేట గ్రామ పంచాయితీలోని దాదాపు 150 మంది ముస్లిం సోదరులు కలిసి మజీద్ ను గత 12 సంవత్సరాల క్రితం నిర్మాణం చేశారు. ఆ మజీద్ కు 12 సంవత్సరాలనుండి మైక్ సౌండ్ సిస్టం లేదు. ఇట్టి విషయాన్ని మజీద్ కమిటీ సభ్యులు కొత్త జయపాల్ రెడ్డి గారిని కోరగా దాదాపు 30,000 రూపాయలతో పూర్తి మైక్ సౌండ్ సిస్టంను కొని ఇయ్యడం జరిగినది. ముస్లిం సోదరులు,మంగపేట వారు కొత్త జయపాల్ రెడ్డి గారికి కృత్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమలో మంగపేట మజీద్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ సయెద్ ఇమామ్, వైస్ ప్రెసిడెంట్ షేక్ కసీం,సెక్రటరీ సయెద్ హుస్సేన్, వైస్ సెక్రటరీ సయెద్ కరీం,ట్రెజరర్ సయెద్ బడ కరీం,మెంబెర్స్ షేక్ మోహినొద్దీన్, సయెద్ మౌలాన, షేక్ అలీ, షేక్ ఇమామ్,షేక్ హుస్సేన్, షేక్ సలీం మరియు జయపాలన్న మిత్మండలి సభ్యులు పాలోన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు

- దేవాలయానికి పోటెత్తిన భక్తులు..
- అమ్మవారికి ఒడి బియ్యం , బోనాలు సమర్పించిన మహిళలు...





**కరీంనగర్,మార్చి23(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఎనిమిదో డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పోచమ్మ దేవాలయం ఆదివారం రోజున భక్తులతో కిటకిటలాడింది. శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మహిళలు పోచమ్మకు ఘనంగా బోనాలను సమర్పించి చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాన్ని చేరుకుని ప్రదక్షిణలు చేసి, ఓడి బియ్యంతో పాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బాధ్యులు సల్ల రాజయ్య, గడప శేఖర్, ఐతం వెంకన్న, సిరిపురం శ్రీనివాస్, మల్లేశం, బైరి లక్ష్మయ్య, మృత్యుంజయం , చిందంముత్యం , కొమురన్న ,సంపత్, వరాల నరసింగం, చిందం అంజి , బొమ్మిడి విజయ్ , రాములు, బండి కుమార్, మొగిలి, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి , బూట్ల కరుణాకర్, రాజేందర్ , విద్య సాగర్, నారాయణ, మల్లయ్య కవ్వలవెంకన్న , కొట్టాల శ్రీనివాస్, ఆలుగోట మహేష్, వెంకటరమణ, తోట నరేష్, సురేష్ , మహేష్ , మనోహర్ , సాయి, అక్షయ్ , రమేష్, ప్రవీణ్ , రాజు, శ్రీధర్, తదితరుల పాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన...

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్...
- శస్త్ర చికిత్సల నిమిత్తం 100 వందమందిని తరలింపు....



**కరీంనగర్ రూరల్, మార్చి23(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్, మెడిసిటీ (మేడ్చల్ , ఘన్ పూర్ ) ఆధ్వర్యంలో కరీంనగర్ మండలం చామన పల్లి లో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది . రెండవ రోజున భారీగా ప్రజలు తరలివచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. చామనపల్లి లో జరుగుతున్న ఇట్టి ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన వైద్యులు పాల్గొని పలు రకాల వ్యాధిగ్రస్తులకు వైద్య సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రత అధికంగా ఉండి, శస్త్ర చికిత్స అవసరమైన రోగులకు మెరుగైన చికిత్సను అందించడానికి మెడిసిటీ ప్రధాన ఆస్పత్రికి దాదాపు 100 మందిని తరలించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మెడిసిటీ హాస్పిటల్ నిర్వాహకులు రవి కిరణ్ రెడ్డి, కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రమణారెడ్డి, మండల అధికార ప్రతినిధి ధూడం శ్రీనివాస్ , దీకొండ శ్రీనివాస్,దూడం రమేష్, మెడిసిటీ మార్కెటింగ్ టీం కుమారస్వామి, బాబు గౌడ్ ,నాగార్జున, చెరలు తదితరులు పాల్గొన్నారు.



## గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో వేసవికాలం సమీక్ష సమావేశం





**గంగాధర మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల పరిషత్ లో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి.గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి 40 వేల కోట్లు ఖర్చు చేసి గ్రామాల్లో పూర్తిగా తాగునీటిని సరఫరా చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో వేసవికాలంలో చొప్పదండి నియోజకవర్గం లో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రానున్న వేసవికాలం సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారుల చర్యలు తీసుకోవాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్రాగునీటికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది.గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి.గ్రామాల్లో అవసరం ఉన్నచోట బావుల త్రవ్వకం, బోర్ వెల్స్ వేయించడం, నూతన పైప్ లైన్లు వేయడం, గేట్ వాల్వులు, పైప్ లైన్లో మరమ్మత్తు చేయడం, బోర్ల ఫ్లషింగ్ వంటి వాటిని పూర్తి చేయడానికి నివేదికను తయారు చేయాలి.గ్రామాల్లో తాగునీటికి సంబంధించిన ఈ చిన్ని సమస్య ఉన్న గుర్తించి నివేదిక తయారు చేయాలి. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటికి సంబంధించిన నివేదికను తయారుచేసి ఇవ్వాలి.మిషన్ భగీరథ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నానా హంగామా చేసింది.రూ 40 వేల కోట్లు ఖర్చు చేసిన, గ్రామాల్లో పూర్తిగా నీటిని సరఫరా చేయలేదు.తాగునీటి ఎద్దడిని తీర్చడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అరుపులైన వారిని గుర్తించాలి. క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి. కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా షహీద్ దివస్ వేడుకలు

- భగత్ సింగ్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మల్కాకొమురయ్య,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,మాజీ మేయర్ సునీల్ రావు...
- స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా విడిచిన అమరవీరులు
- భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజ్ గురు..



**కరీంనగర్,మార్చి23(పీసీబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున పట్టణంలోని భగత్ నగర్ భగత్ సింగ్ విగ్రహం వద్ద షహీద్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు లు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం , భరతమాతను రక్షించడానికి తమ ప్రాణాల్ని సైతం తృణ ప్రాయంగా విడిచి పెట్టడానికి సిద్ధపడిన ఆ అమరవీరులే భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులనీ, వీరిని 1931 మార్చి 23వ తేదీన లాహోర్ సెంట్రల్ జైల్లో ఉరి తీశారనీ, . ఈ విప్లవ వీరుల బలిదానానికి చిహ్నంగా మార్చి 23వ తేదీని 'షహీద్ దివస్'గా, అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా దేశమంతా జరుపుకొంటున్నామని తెలిపారు. నాడు బ్రిటిష్ వారి ఆకృత్యాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. తమను ఉరి తీయవద్దని, ఉరితీస్తే ఈ పుణ్యభూమిని వదలి మా పాదాలు గాలిలో ఉంటాయని, అదే కాల్చి చంపితే భరతమాత ఒడిలో చనిపోతామని కోరుకున్న నిజమైన దేశభక్తులన్నారు. కలిసి ప్రాణ స్నేహితులుగా బ్రతికామని, కలిసి మరణిస్తున్నామని ఉరితాడును ముద్దాడుతూ 'ఇంక్విలాబ్ జిందాబాద్!' అంటూ భరతమాత చెంతకు చేరిన గొప్ప ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు అని కొనియాడారు. ఆ విప్లవవీరుల త్యాగ ఫలితమే మనం నేడు అను భవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్రం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్,మాడ వెంకటరెడ్డి , బల్బీర్ సింగ్ , బండ రమణారెడ్డి, చొప్పర్ జయశ్రీ , బండారు గాయత్రి, వరల జ్యోతి,నరేందర్ ,పొన్నం మొండయ్య ,తణుకు సాయి, రాజు , గాజుల వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి ,బొడ్ల శ్రవణ్, వంగ సంపత్, పిట్టల సుమంత్ ,వంశీ అనుదీప్, ధోలీ ఉపేందర్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద యువతి యువకులకు ఉచిత ఉపాధి తరగతులు

**● అభయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు స్వామీ బాల చంద్ర**

**● కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ అరుణ ప్రభంజన్**



**పెద్దపల్లి. మార్చి 23:(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ ఇబ్రహింపట్నం కి చెందిన అభయ స్వచ్ఛంద సంస్థ మరియు సింక్రోని సంస్థ వారి ఆద్వర్యంలో నిరుపేద యువతి యువకులకు ఉచిత ఉపాది తరగతులు నిర్వహించనున్నారని అభయ స్వచ్ఛంద సంస్థ, మహిళా సాధికారత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ అరుణ ప్రభంజన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ, బ్యూటీషన్, కంప్యూటర్, కార్ డ్రైవింగ్, జ్యూట్ బాగ్ తరగతులు నిర్వహిస్తామని, అలాగే యువకులకు మొబైల్, ఆటో మొబైల్ రిపేరింగ్,హౌస్ వైరింగ్, కార్ డ్రైవింగ్, వాల్ పెయింటింగ్, కంప్యూటర్ తరగతులు నిర్వహించనున్నారు అని అన్నారు.ఆసక్తి గల వారు ఆదార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో పేరు నమోదు చేసుకోగలరని అన్నారు. కార్ డ్రైవింగ్ శిక్షణ నేర్చుకునే వారు 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, శిక్షణ పొందే వారికి, బోజనం మరియు వసతి గృహం పూర్తి ఉచితంగా లభిస్తుంది అన్నారు. నేర్చుకోవాలి అని ఆసక్తి ఉండి, ఆర్థిక ఇబ్బంది తో హైదరాబాద్ కి రాలేని వారికి, బస్ చార్జ్ అభయ సంస్థ ఇస్తుందన్నారు.మరిన్ని వివరాలకు www.abhayafoundation.org వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. అలాగే శిక్షణ అనంతరం వారికి ఉచితంగా టూల్ కిట్స్ ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి గలవారు 9515823052, 9640789108 సంప్రదించగలరని ఓ ప్రకటనలో తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు...

**● మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**శంకరపట్నం,మార్చి23(పీసీడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసాంతం వరకు ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయతకు, మత సామరస్యానికి ప్రతీక అని మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్ లో ముస్లిం సోదరుల కోసం ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసేవరకూ ముస్లింలు పగలు నిష్టగా' రోజా' ఉపవాస దీక్షలను పాటిస్తారన్నారు. కేవలం ఆహార పానీయాలను మానివేయడం మాత్రమే 'రోజా ' కాదని, ఇది నిష్టనియమాలతో కూడుకున్న జీవన విధానమని ఆయన పేర్కొన్నారు. ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమేన్నారు. ఈ ఇఫ్తార్ విందులో శంకరపట్నం మండలం తహసిల్దార్ భాస్కర్, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గోపగోని బసవయ్య గౌడ్, నాంపల్లి తిరుపతి, మొలంగూరు సదానందం, కవ్వ పద్మ, వెంకటేశ్వర్లు, బండారి తిరుపతి ఎండి జహంగీర్ ఇస్సాముద్దీన్ షారుక్, అమీర్, ముస్లిం మత పెద్దలు కాజా మోహినిద్దీన్ వాజిద్ మోయిన్ రియాజ్ తోపాటు వివిధ గ్రామాల నుంచి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..

**● మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: ఎంపీ డా. కడియం కావ్య**



**హనుమకొండ, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జక్రియా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఈవి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి!: మంత్రి కొండా సురేఖ

**● ధూప దీప నైవేద్య అర్చన సంఘం ఆధ్వర్యంలో**

**విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 23(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. ఆదివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ గారు ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణా రూపొందించిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగమును ఆవిష్కరించారు. మంత్రి అర్చకులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దానికి భగవంతుని కృప ఉండాలని దానికి అర్చకులుగా మీ వంతు సహకారంగా క్షేమంగా సుభిక్షంగా ఉండేందుకు ప్రతినిత్యం భగవంతుని అర్చన చేయాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్చకులకు ప్రతినెలా వేతనాలు అందే విధంగా చూస్తున్నామని త్వరలో కూడా ధూప దీప నైవేద్య అర్చకులకు మెరుగైన వేతనం అందే విధంగా కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శైలజ రామయ్య ర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ గారు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, రీజనల్ కమిషనర్ రామకృష్ణారావు పాల్గొని పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ నామ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం సుస%శీ%పన్నం గా వెలుగొందుతుందని అన్నారు. అర్చకుల ఆశయ సాధన కొరకు రాష్ట్ర సంఘం నిర్విరామంగా శ్రమిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు తిరునగరి వెంకటాద్రి స్వామి,అన్నవజ్జల ప్రసాద్ శర్మ కోశాధికారి నందనం హరికిషన్ శర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫణి కుమార్ శర్మ కన్వీనర్ అమరేశ్వర శర్మ విశాలాక్షి ఉపాధ్యక్షులు మహేషు, రవికుమార్ లక్ష్మీకాంతాచార్యులు అధికార ప్రతినిధులు భార్గవాచార్యులు సంతోష్ శర్మ వివిధ జిల్లాల అధ్యక్షులు రమేష్ శర్మ మునగలేటి త్రిపురారి మనోహర్ శర్మ పార్థసారథి జంగం మహేష్ జయతేర్ధ చారి సుబ్రహ్మణ్య శర్మ శిరేష్ శర్మ అంజనప్ప స్వామి రాజప్ప స్వామి అడవయ్య స్వామి సిద్ధాంతి గణేష్ జ్ఞానేశ్వర్ ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు అర్చకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పుస్తకం నిలిచిపోతుంది లేదా కవికి గుర్తింప ఉండాలి: డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి.




**హైదరాబాద్,మార్చి23(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలో ఏదైనా నశించిపోతుందేమో కానీ పుస్తకం మాత్రం ఎల్లకాలం నిలిచిపోతుందని ప్రముఖ కవి తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. హైదరాబాద్ చిక్కడపల్లి లోని కళా సంగీత నాట్య వేదిక త్యాగరాయ గాన సభలో భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరై కీ.శే.గుండవరం చంద్రశేఖర రావు రచించిన మిత్రలాభం పద్య కావ్యం మరియు ఆయన కుమారుడు గుండవరం ప్రభాకర్ రావు రచించిన ప్రభాత కిరణా లు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్యాన్ని వచనంలోకి మార్చడం సులభమేమో కానీ వచనాన్ని పద్యములోకి మార్చడం అంత సులువు కాదని, అలాంటి గొప్ప పనిని కీర్తిశేషులు చంద్రశేఖర రావు చేశారని, ప్రబోధ నిర్వచనం నీతి చంద్రిక మిత్రలాభం విశిష్ట కావ్యమని అన్నారు. ఆ కాలంలో ఆయనకు గుర్తింపు లభించి ఉంటే మరికొన్ని ఉత్తమ కావ్యాలు వెలువడేవని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గుండవరం దేవి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరొందిన చంద్రశేఖర రావు రచించిన మిత్రలాభం ఉత్కృష్ట గ్రంథంగా నిలుస్తుందని అన్నారు.మరొక విశిష్ట అతిథి డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు మాట్లాడుతూ గుండవరం ప్రభాకర్ రావు రచించిన ప్రభాత కిరణాలు బాలలకే కాదు పెద్దవారికి కూడా మార్గ దర్శకంగా నిలుస్తుంది అని అన్నారు.కవికి గల బహుముఖీనమైన దృష్టి వీరి కవితల ద్వారా వ్యక్తమైం దన్నారు. మరో విశిష్ట అతిథి టీవీ సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ బాల గేయాలు రచించడం రచయితకి ఒక విషమ పరీక్షయని, బాలల మనస్తత్వాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకున్న వారికే అది సాధ్యమని, అందులో ప్రభాకర్ రావు ఒక అడుగు ముందుకు వేశారని అన్నారు. ప్రముఖ కవయిత్రి, కుసుమ ధర్మన్న కళా పీఠం అధ్యక్షులు డా.రాధా కుసుమ కవి సమ్మేళనాన్ని నిర్వ హించగా గుండవరం చంద్రశేఖర రావు ప్రియ శిష్యుడు బొడ్డు హరి కిషన్, దర్పణం సాహితీ వేదిక అధ్యక్షులు డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు పాల్గొన్నారు. మిత్ర లాభం గ్రంథాన్ని పద్య కవి విశ్రాంత ప్రధానాచార్యులు డి.సి.నరసింహులు సమీక్షించగా యాభై మందికి పైగా కవులు పాల్గొన్నారు.

# విహారయాత్రలో కాకతీయ హైస్కూల్ విద్యార్థులు..

**చిట్యాల, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి వరంగల్ లోని కాకతీయులనాటి కోట లో గల శిల్పకళ తోరణాలను అలాగే కుష్మహల్ కాకతీయ జువాలజికల్ పార్క్ భద్రకాళి టెంపుల్ మరియు వేయి స్తంభాల దేవాలయాలను విహారయాత్ర లో భాగంగా సందర్శించడం జరిగింది విద్యార్థులకు కాకతీయుల జీవిత చరిత్రసాంస్కృతిక జీవన విధానం రుద్రమదేవి ఈ ప్రాంతాన్ని ప్రజా రంజకంగా పాలించిన ప్రాంతాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి ఒకరోజు క్షేత్ర పర్యటాన్ని విద్యార్థులు విజయవంతంగా ముగించుకోవడం జరిగింది ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా వినోద విజ్ఞాన యాత్రలను చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.



# గంగాధర క్రికెట్ అసోసియేషన్ కోచ్ గంట విజయ్ ఆధ్వర్యంలో గెట్ ఫిట్ గంగాధర 2k సైక్లింగ్ కంపిటేషన్ పోటీలను ప్రారంభించిన యువ నాయకుడు ఠాగూర్.





**గంగాధర మార్చి 23 (పిసీడబ్ల్యూ న్యూస్):** గంగాధర మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద సైక్లింగ్ పోటీలను ప్రారంభించడం జరిగింది.దాదాపు 25 మంది యువ క్రీడాకారులు 9 సంవత్సరాల నుండి వయస్సు గల 14 సంవత్సరాల వయస్సు క్రీడాకారులు పాల్గొన్నారు.యువత మత్తు గంజాయి మద్యపానం దూరంగా ఉండాలి చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గంలో నడవాలి యువత దేశ భవిష్యత్తు దేశానికీ వెన్నముక మీరు మంచి మార్గంలో నడిచి అందరికి ఆదర్శంగా నిలవాలి.యువత విద్య మరియు క్రీడలు వైపు అలవాటు చేసుకోవాలి క్రీడలు మానసికంగా ఆరోగ్యంగా దేహాదారుద్య కు ఉపయోగం పడుతుంది.గంగాధర గ్రామానికి చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు,దాదాపు రెండు కిలోమీటర్లు పోటీలో పాల్గొన్నా,క్రీడాకారులు మొదటి బహుమతి పొందిన మనీష్, రెండో బహుమతి సన్నీ ,మూడోవ బహుమతి వేణు ,నాలుగువ బహుమతి ప్రణవ్ తేజ్ లు నిలిచారు, బహుమతుల ప్రదానం ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రవీర్ రావు గారి చేతుల మీదుగా జరిగింది.సీనియర్ క్రీడాకారులు విజయ్, రామకృష్ణ, నరేష్, లవకుమార్, ఉపేందర్, హేమంత్, మరియు క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

# అయ్యృప్ప ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా బద్రిసూర్యం ఎన్నిక...



**రామడుగు. మార్చి23(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యం లో అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని స్థానిక షాపురం వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్య క్షులుగా కనపర్తి కుమారస్వామి అధ్యక్షులు గా బద్రి సూర్యం ఉపాధ్యక్షులుగా సైండ్ల నర్సింగం పూరేళ్ళ రవీందర్, ప్రధాన కార్య దర్శిగా ఐతరవేని శ్రీను కోశాధికారిగా బొడ్ల శ్రీధర్ సంయుక్త కార్యదర్శిగా కడారి వీరయ్య వేముల కృష్ణ ప్రధాన సలహా దారుగా నార్ల శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా గంటె మునీందర్ పంజాల సతీష్ గాలి పెల్లి రాజు షేకల్ల రాజేష్ కోసనా వెంకట్ రెడ్డి రాగం మహేష్ శాశ్వత సభ్యులుగా జూపాక మునీందర్ అనుపురం శంకర్,సాయిలు మొగిలి వీరమల్లు పుల్లెల నరేందర్ నెల్లి వెంకటస్వామి పొన్నం విజయ్ కడారి శ్రీనివాస్ శ్రావణ్ కుమార్ మేడారం రాజేష్ బొడ్ల రాకేష్ గంట్ల బాపిరెడ్డి తదితరుల ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా తమ ఎన్నిక కు సహకరించిన వారందరికీ కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామని వారు చేప్పారు

# మత సామరస్యానికి ప్రతీక: టివైసి యూత్ ఆధర్వంలో ఇఫ్తార్ విందు

**రామడుగు, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో టివైసి యూత్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు అందించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు సయ్యద్ బర్కత్ అలీ ఆశాలు ముక్రం( జియా ) పంజాల శ్రీనివాస్ గౌడ్ వాజిద్ అహ్మద్ ఖాన్ చారి మోయిస్ రైయి స్ ముజామిల్ మున్నా ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.





# దళిత పక్షపాతి విప్లవ కిషోరం భగత్ సింగ్

**నిజాంబాద్, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయులపై ఎలాంటి దోపిడిలేమి, పీడన లేని, అణచివేతలు, మతం కులం లేని సమాసమాజ సాధకుడు స్వాప్నికుడు మన భగత్ సింగ్. కుల నిర్మూలనా పట్ల స్పష్టమైన అవగాహన కల్గిన యువ కిషోరం. దళితులు నిద్రిస్తున్న పులులు. దళితులే విప్లవానికి అగ్రగామిగా ఉండాలని ప్రతిపాదించిన నిజమైన విప్లవాది భగత్ సింగ్. అగ్రగామి అంటే దళితులకు నాయకత్వం ఆపాదించడం. దళితులు నాయత్వంలో ఉంటేనే కులనిర్మూలన సాధ్యమని అర్థం. "కొన్ని రోజులైతే తెల్ల దొరలు (బ్రిటిష్ వాళ్ళు) వెళ్ళి పోతారు, వారి చోటనే నల్ల దొరల (శెట్టోల్లు, భూస్వాముల) రాజ్యం వస్తుంది. తిరిగి నేను మీకు జ్ఞాపకం వస్తాను" అంటూ నిర్దిష్ట భవిష్యవాణి చేసిన నిజమైన మార్క్సిస్టు విశ్లేషకుడు భగత్ సింగ్. ఆయన కన్న కలలను, ఆశయాల్ని మనం నిజం చేసినప్పుడే నిజమైన నివాళి అంటూ అంబేద్కర్ యువజన సంఘం (ఏ.వై.ఎస్) జిల్లా అధ్యక్షులు ఇత్వార్పేట్ లింగన్న చరిత్రను వివరించారు. ఏ.వైఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం జిల్లా నిజమాబాద్ ఆర్మూర్ డివిజన్ లోని మామిడిపల్లి చౌరస్తా వద్దగల షహిద్ భగత్ సింగ్ విగ్రహానికి కార్యకర్తలందరు చేతులెత్తి నివాళి అర్పించారు. ఇందులో ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు మామిడి రాజు, జర్నలిస్ట్ గన్నారపు శంకర్, టీచర్ సంగెం అశోక్, సురేష్ వాగ్మారే, థోఫిక్ షేక్, సయ్యద్ జావేద్, సంతోష్ కుమార్, వీరు జాటవ్, అరుణ్ కుమార్, బ్రిజేష్ కుమార్, మూలనివాసి మాలజీ "భగత్ సింగ్ అమర్ రహే" నినాదాలిశారు.

# చైతన్యలో ఘనంగా గెట్ టు గెదర్



**హనుమకొండ, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీ వ్యవస్థాపకుడు , ఛాన్సలర్ డాక్టర్ Ch. వి.పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ..తరం విద్యార్థినీ విద్యార్థులకు విద్యతో పాటుగా నైతిక విలువలను, కుటుంబ సాంప్రదాయాలను అలవరిచే విధంగా శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థుల పట్ల, కుటుంబ విలువల పట్ల అధిక శ్రద్ధను తీసుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో EEE, మెకానికల్, సివిల్) ఫైనల్ ఇయర్ విద్యార్థులతో, వరంగల్ క్యాంపస్‌లో, ఈ వేడుకలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. శంకర్లింగం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. రవీందర్, సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎం సుందర్ రామ్, డీన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ ఎస్. కవితా మేడమ్, ఆర్ అండ్ డి అసిస్టెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ టి. క్రిస్టోఫర్ రాజేందర్, రెక్టర్, పి.ఆర్.వో. జి. రాంబాబు, ఇంచార్జి డీన్ ఆఫ్ ఇంజినీరింగ్ , హెడ్, ECE డిపార్ట్‌మెంట్ ప్రొ.కె. సీతారామ్, హెడ్, సిఎస్ఇ డిపార్ట్‌మెంట్ డాక్టర్ ఇ అరవింద్ సర్ (ఐ/సి డాక్టర్ ఇ సాయికిరణ్ సర్), ఇఇఇ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ ఎ రతన్ సింగ్ సర్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి ప్రశాంత్ సర్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి. మోహన్ సర్ (ఐ/సి రాజ్‌కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 25న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల : మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 30న ఉగాది ఆస్థానాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా మార్చి 25న మంగళవారం ఉదయం 6 నుంచి11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని టీటీడీ అధికారులు వివరించారు. . ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేస్తారని వివరించారు.

# ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



**హనుమకొండ, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు



ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జక్రియా ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే గారు వరంగల్ పశ్చిమ నియోజవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులందరం కలిసి ముస్లిం సోదరులకు కబరస్థాన్ కోసం 3 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించామని తెలిపారు. ఈ మేరకు సంబధిత పత్రాలను ముస్లిం మత పెద్దలకు అందించారు. నియోజకర్గంలో దాదాపు 19 ఏళ్లుగా ప్రతియేటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు చేస్తున్నానని,అల్లా ఆశీస్సులతో మీ ముందు ఎమ్మెల్యేగా నిలిచానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాజకీయంగా ముస్లింలకు ప్రత్యేక అవకాశాలను కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా,KUDA చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గారు, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, EV శ్రీనివాస్ రావు ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ఉల్లా బేగ్ మరియు ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిరుద్యోగ నిర్మూలన కోసం కృషి చేస్తా...

**● ప్రభుత్వేతర సంస్థల సహకారంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా.. ● నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా నిరుద్యోగ యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున హనుమకొండ వాగ్దేవి కాలేజ్ ఆవరణలో "నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ "ఆధ్వర్యంలో ప్రముఖ దిగ్గజ సంస్థ Faxconn నేతృత్వంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహిళలకు ప్రజా ప్రభుత్వంలో పెద్దపీట వేయడం జరిగిందని,ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు.కొత్త ఉద్యోగాల కల్పనకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వేతర ఉద్యోగాల భర్తీకి స్థానిక యువతకు ఉద్యోగ కల్పన అవకాశాలు కల్పించేందుకు విశాల్ రెడ్డి ట్రస్ట్ ద్వారా నాన్ ఐటీ ఉద్యోగాల భర్తీకి హైదరాబాద్ లోని ప్రముఖ మ్యానుఫ్యాక్చర్ సంస్థతో మొదలు మహిళా నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.రానున్న రోజుల్లో ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఉపాధి అవకాశాల కల్పనపై దృష్టి సారించి ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళలను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. హనుమకొండలోని యువతులకు మొదటగా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన శ్రీమతి శ్రీ డాక్టర్ నాయిని శ్రీ గోదారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గార్లని మరియు బృందాన్ని ఎమ్మెల్యే నాయిని అభినందించారు.వరంగల్ పరిసర ప్రాంతాల యువతులకుఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ముందుకు వచ్చిన Faxconn సంస్థ ప్రతినిధి బృందాన్ని ప్రత్యేకంగా హనుమకొండ,వరంగల్ జిల్లా నిరుద్యోగుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ కల్పనలు జరగాలని ఎమ్మెల్యే నాయిని ఆకాంక్షించారు.ఫాక్స్కన్ సంస్థ ప్రతినిధి ఆనందం కుమార్,పరమేష్,పార్వతి వాగ్దేవి కాలేజ్ అధినేత దేవేందర్ రెడ్డి, యువతులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్'యూత్ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన పెద్ది





**నర్సంపేట, మర్చి 23,(పీసీడబ్ల్యూ న్యూస్):** భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్పిఓ) కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో భగత్ సింగ్ యూత్ క్లబ్ నిర్వహించిన భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు యువత కు స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ స్ఫూర్తితో ధర్మ రావు పేటలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ యూత్ క్లబ్ అభివృద్ధికి ఐక్యతకు నిదర్శనంగా పనిచేస్తుందిఅన్నారు.భగత్ సింగ్ యూత్ క్లబ్ వారు ఐక్యమత్యంతో కలిసి గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషి నన్ను ఎంతగానో ఆకర్షించింది. నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు వీరి అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్పిఓ) 2020 సంవత్సరం లో మంజూరు చేయడం జరిగింది, 131 మంది సభ్యులతో క్రమశిక్షణతో ఐక్యతతో ఎఫ్పిఓ ను అభివృద్ధి చేస్తున్న వీరికి ధాన్యం కొనుగోలు కేంద్రం (పీపీసీ) కేంద్రాన్ని కూడా ఇవ్వడం జరిగింది, గత 4 సంవత్సరాలుగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణ%శీ%గా కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించి ఆర్థికంగా నిలబడినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.ఆధునికమైన శాస్త్రీయ వ్యవసాయ విధానాలతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి , రైతులు సమైక్యంగా అభివృద్ధి చెందాలని స్ఫూర్తితో నర్సంపేట నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబడడం మనకు ఎంతో గర్వకారణం, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఎఫ్ పి ఓ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు నాబార్డ్ నుండి నిధులను తీసుకు వచ్చి ఫామ్ మేకనైజేషన్ ,సీడ్స్ ప్లాంటును అందివ్వడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వలు ఆశించిన మేరకు సహకారం అందించకపోవడంతో కొన్ని సంఘాలు నిర్వీర్యమైనవి, భవిష్యత్తులో వీటిని బలోపేతం చేయాలని సూచించారు.భగత్ సింగ్ యూత్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం భగత్ సింగ్ యూత్ క్లబ్ నిర్వాహకులను మరియు గ్రామస్తులను అభినందించారు ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మాంచిన భగత్ సింగ్ యూత్ క్లబ్ కమిటీ వారు భగత్ సింగ్ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఒడిసిఎంఎస్ చైర్మన్ రామ స్వామి నాయక్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట నర్సంపేట మాజీ జెడ్పిటిసి స్వప్న శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.


# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**● కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది ● దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**




**హనుమకొండ, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం రోజున వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు గారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# శివాలయ పునర్నిర్మాణానికి విరాళం..



**చిట్యాల, మార్చి 23(పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో పురాతన శివాలయం శిథిలావస్థకు చేరడంతో..ఆ శివాలయాన్ని కూల్చివేసి..నూతన శివాలయ పునర్నిర్మాణానికి కసిరెడ్డి బ్రదర్స్ కంకణ బద్దులయ్యారు. గ్రామస్తులనంతా ఏకం చేసి..విరాళాలు సేకరిస్తూ..శివాలయం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో వారి తండ్రి కీ: శే: కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి స్మారకార్థం రూ.1,50,516 రూపాయల విరాళం అందించి వారి భక్తి భావాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భక్తి భావం వలన ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని, ఈర్ష్య, ద్వేషం, అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి, భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని, తద్వారా గ్రామస్తులందరి మధ్యన మంచి సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు రఘునందన్, గ్రామ ప్రముఖులు సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మండల రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, కొక్కుల సారంగం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**• అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు • పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట**

**• బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల విమర్శలను తిప్పికొట్టాలి • లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం పనికిరాకుండా పోయింది • జఫర్ గడ్, స్టేషన్ ఘనపూర్ మండలాల కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ**





**హనుమకొండ, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. ఆదివారం జఫర్ గడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో మరియు స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలానికి సంబందించిన 25మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 25లక్షల 02వేల 900రూపాయల విలువ గల చెక్కులను అలాగే 66మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 23లక్షల 01వేయి రూపాయల విలువగల చెక్కులను మొత్తం 91మంది లబ్ధిదారులకు 48లక్షల 03వేల 900రూపాయల విలువగల చెక్కులను మరియు స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల 01వేయి 972రూపాయల విలువగల చెక్కులను అలాగే 57మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 19లక్షల 08 వేయిల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 74మంది లబ్ధిదారులకు 36లక్షల 09వేల 972 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిన్న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందని తెలిపారు. 3లక్షల 04వేల కోట్ల బడ్జెట్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలుకు 56వేల కోట్లను కేటాయించిందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ లో సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తూ 23 వేల కోట్ల నిధులు కటాయించిందని తెలిపారు. ఏడాది లోగ దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గం లోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 3 ఏళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం కుంగిపోయి పనికిరాకుండా పోయిందని అన్నారు. 5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదుల ప్రాజెక్టు కు కనీసం 500కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదుల కాలువలు పూడిక తో, చెట్లు పెరిగి అద్వానస్థితిలో ఉన్నా పట్టించుకోని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని దేవాదుల వద్దకు వెళ్తున్నారని ప్రశ్నించారు. దేవాదుల 3వ దశ పై ఏ అవగాహనతో మాట్లాడుతున్నారని, 3వ దశ టన్నెల్ పొడవు ఎంత....? నీరు ఎక్కడికి వెళ్తుందో తెలియని వారు ఈ రోజు దేవాదుల పంపు హౌస్ వద్దకు వెళ్లి ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉండి ఏనాడూ కాలువల వెంట తిరగని వాడు, కాలువలలో తట్టేడు మట్టి తీయని వాడు ఈ రోజు దేవాదుల కాలువల గురించి మాట్లాడటానికి కొంచమైనా సిగ్గు ఉండాలని ఆరోపించారు. ఎన్నేళ్లు గుర్తుకు రాని దేవాదుల పంపు హౌస్ ఈ రోజు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. వరంగల్ జిల్లా వరప్రదాయిని దేవాదుల ప్రాజెక్టు అని, దేవాదుల పెండింగ్ పనులను పూర్తి చేస్తే 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని వెల్లడించారు. దేవాదులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలనే సంకల్పం తో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నాని అన్నారు. ఏడాది లోగ నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసిన పట్టించుకోనని కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే నాకున్న ఏకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం

**హనుమకొండ, మార్చి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వాగ్దేవి కాలేజీలో ఆదివారం నాయిని విశాల్ రెడ్డి స్మారక మహిళ జాబ్ మేళా నిర్వహించిన నాయిని విశాల్ ట్రస్ట్ చైర్మన్ నాయిని గోదారెడ్డి కి ముందుగా మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి ఒక ప్రకటనలో అన్నారు. ఈ రోజులలో ఎంత విద్యాభ్యాసం చేసిన ఉద్యోగం రాని తరుణంలో ఒక మంచి ఆలోచన మహిళల పట్ల గౌరవం, మహిళలను అభివృద్ధి పయనంలో ఉండాలని ఒక గట్టి సంకల్పంతో నడువు బిగించి మహిళలు కూడా ఒక మంచి ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆలోచనతో నాన్ ఐటి విభాగం కు చెందిన మహిళలకు ప్రోత్సహిస్తున్న మరి మూడు నెలల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహాయ సహకారాలతో ఐటీ విద్యార్థులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారి సేవ గొప్పతనాన్ని తెలియజేస్తోంది అన్నారు. ఈ యొక్క జాబ్ మేలను పాల్గొని సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్క మహిళకు ప్రతి ఒక్క విద్యార్థినికి పేరుపేరునా నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన నాయిని విశాల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నాయిని గోదా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు 63వ డివిజన్ కార్పొరేటర్విజయ-శ్రీసయ్యద్రజాలిఒకప్రకటనలో పేర్కొన్నారు.




# దేశ జీడీపీకి, డీలిమిటేషన్‌కు ఏం సంబంధం?

- తెలంగాణ జీడీపీలో ఆదిలాబాద్, ములుగు, ఆసిఫాబాద్ వెనకబడి ఉంటే... వాటా అక్కర్లేదా?
- లిక్కర్ దొంగలంతా ఒకే చోట జమై మోదీపై దక్షిణాది పేరుతో డ్రామాలాడుతున్నరు.
- 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు
- ఇంకా 16 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానేలేదు.
- రుణమాఫీ పూర్తయ్యిందని ప్రకంటించం సిగ్గు చేటు.
- బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది.
- బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ను నడిపింది బీఆర్ఎస్ నాయకుడే.
- టీచర్లరా....మీ భవిష్యత్ కోసం తపస్ లో చేరండి.
- తపస్ పక్షాన ఉద్యమాలను ఉధ్రుతం చేయండి.
- మీ ఉద్యోగాలు పోతే... బీజేపీ టిక్కెట్లిచ్చి గెలిపించుకుంటాం.
- కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించిన తపస్...








**కరీంనగర్,మార్చి23(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. "స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ(%+తీశీం ఎశీఎవర్అవె జూతీశీఎబవ్%)లో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు. ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ హాజరై ప్రసంగించారు. ఏమన్నారంటే...టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా.... మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. గతంలో కేసీఆర్ మనుషులు బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు మన రాష్ట్ర పోలీసులు వెళితే ఒత్తిడి తెచ్చి అక్కడికి వెళ్లకుండా చేశారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే. బీఆర్ఎస్ పాలన పీడ విరగడ కావాలని ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పిన రేవంత్ రెడ్డి అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా వంచిస్తూనే ఉన్నడు. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు. కేంద్రం ప్రతి 6 నెలలకు ఒకసారి డీఏ ఇస్తోంది. నిత్యం మోదీపై విషం కక్కే కాంగ్రెస్ ప్రభుత్వం 5 డీఏలు ఎందుకు పెండింగ్ లో పెట్టారు? మరో 3 నెలలైతే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. టీచర్ల, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ మొత్తం రూ.8వేల కోట్లు. అట్లాగే రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ బకాయిలు రూ.11 వేల కోట్లు. వీళ్లకు పైసలు ఇవ్వమంటే డబ్బుల్లేవని చెబుతున్న ప్రభుత్వం 18 శాతం కమీషన్ ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు బిల్స్ క్లియర్ చేస్తోంది. ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలివ్వడం లేదు. కేజీబీవీ టీచర్ల బాధలు వర్ణణాతీం. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారి యోగితారాణాకు నేనే ఫోన్ చేసిన. ఆ సమస్య పరిష్కారం కోసం క్రుషి చేస్తా. టీచర్లను, తపస్ నాయకులను నేను కోరేదొక్కటే... సమస్యలపై పోరాడండి. తపస్ తల్చుకుంటే విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన కావాలి. టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలే. ప్రభుత్వం ఉద్యోగం నుండి తీసేస్తదనే భయం మీకు వద్దు. మిమ్ముల్ని కాపాడుకునే బాధ్యత మాది. ఎందుకంటే విద్యా శాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోంది. మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కలం అందించి మహానుభావులుగా తీర్చిదిద్దాలని చూస్తుంటే... కాంగ్రెస్ అందుకు భిన్నంగా పాఠ్యపుస్తకాల్లో అర్బన్ నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి తుపాకీ రాజ్యం కోసం కుట్రలు చేస్తుంటే సమాజానికి ఏ సందేశం పంపినట్లు? అసలు ఏ ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ ను విద్యా కమిషన్ లో నియమించారో సమాధానం చెప్పాలి. ఈ విధానాన్ని తపస్ కచ్చితంగా వ్యతిరేకించి ఉద్యమం ప్రారంభించాలి. ఎంతకాలం బతికామన్నది కాదు.. బతికి ఉన్నంత కాలం జీవితమంతా స్ఫూర్తిదాయకంగా ఉండేలా పోరాడాలి. హీరోలెక్క బతకాలే తప్ప జీరో కావొద్దు. 317 జీవోసహా టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాడి జైలుకు పోయింది బీజేపీయే. ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు పెట్టారు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయింది. ఎందుకంటే కాంగ్రెస్ చేసిన మోసాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. నిన్న అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో రుణమాఫీని పూర్తిగా అమలు చేసినట్లు ప్రకటించారు. ఇది చూసి ఇంత మోసమా? అంటూ రైతులంతా కాంగ్రెస్ ను బండబూతులు తిడుతున్నరు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2 లక్షల రుణమాఫీ అర్హుల జాబితా 42 లక్షలు. వీరందరికీ రుణమాఫీ కావాలంటే 31 వేల కోట్ల రూపాయలు కావాలి. కానీ ఇప్పటి వరకు 25 లక్షల 35 వేల మందికి 20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారు. మరి మిగిలిన 16 లక్షల 65 వేల మంది పరిస్థితి ఏంది? వీళ్లకు రుణమాఫీ కావాలంటే రూ.10 వేల కోట్లు కావాలి. కానీ వీళ్లకు నయాపైసా చెల్లించకుండా రుణమాఫీ పూర్తయిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించడం సిగ్గు చేటు. లక్షల మంది రైతులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర్లో పడ్డాయి. నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొంగల ముఠా విచిత్రమైన తీర్మానం చేశారు. వాళ్లంతా లిక్కర్ స్కాం దొంగలే. స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నరు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం. దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీ(%+తీశీం ఎశీఎవర్అవె జూతీశీఎబవ్%) వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల జీడీపీ ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది? ఒకవైపు రాష్ట్రంలో జనం అల్లాడుతున్నరు. సాగు నీరందక రైతులు 10 లక్షలకుపైగా పంట నష్టపోయిర్రు. నిన్న, మొన్న కురిసిన అకాల వర్షాలతో మళ్లీ పంట దెబ్బతిన్నది. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద రోగులు ట్రీట్ మెంట్ కు నోచుకోవడం లేదు. పెండింగ్ లో ఉన్న వేల కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు చదువుకు దూరమైతున్నరు. కాలేజీలు మూతపడుతున్నయి. పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడంతో వేలాది మంది మాజీ సర్పంచులు అప్పులపాలై బజారునపడ్డరు. చాలీచాలని వేతనాలతో అంగన్ వాడీలు, ఆశావర్కర్లు రోడ్లపై ధర్నా చేస్తూ ఆర్తనాదాలు చేస్తున్నరు. ఉద్యోగాలు రాక లక్షల మంది నిరుద్యోగులు అరిగోస పడుతున్నరు. పీఆర్సీ అమలుకాక, 5 డీఏలు అందక, దాచుకున్న జీపీఎఫ్ పైసలందక లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధపడుతున్నరు. రిటైర్డ్ మెంట్ బకాయిలు చెల్లించక, పెన్షనర్ల సమస్యను పరిష్కరించకపోవడంతో వృద్దాప్యంలో మాకెందుకీ గోస అంటూ పెన్షనర్లు కన్నీళ్లు కారుస్తున్నరు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలుంటే ఇవేమీ పట్టని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని చెన్నై పోయి డీలిమిటేషన్ పేరుతో రాజకీయాలు చేస్తారా? మోదీ ప్రభుత్వంపై విషం కక్కడం తప్ప ప్రజలుకు ఈరెండు పార్టీలు చేస్తున్నదేమిటి?. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

# ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం!

**• అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతమా!! • రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన**





**హైదరాబాద్, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రగతిశీల మహిళా సంఘం (POW) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రం, షోయబ్ హాల్ లో, మార్చి 23 ఉదయం రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా POW జాతీయ నాయకురాలు వి. సంధ్య మాట్లాడుతూ 'మిస్ వరల్డ్ ' ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదులో మే నెలలో జరపనున్నట్లు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ప్రకటించారు .మే 7 న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మే 31న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ వేడుకలు జరగడం సంతోషదాయకమని తెలంగాణ కళా సంస్కృతులు ప్రపంచానికి తెలియడానికి ఇది ఒక అవకాశమని మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక వారసత్వ, యువ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి స్మిత సబర్వాల్ తో కలిసి ప్రకటించడాన్ని మహిళలందరూ వ్యతిరేకించాలని, పోటీలు జరగకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో 1996 లో బెంగళూరులో ,2024 లో ముంబై లో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించారు. భారత్లో ఈ పోటీలు జరగడం ఇది మూడోసారి. హైదరాబాదుకు ఉన్న చారిత్రక నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వెదికగా ఎంపిక చేసినట్లు చెప్తున్నారు . ఇది తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని తెలంగాణ ఆహారం ,ఆతిథ్యం ,పర్యాటకం, చేనేత వస్త్రాలు పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి ఈ వేడుక ఒక అవకాశం అని స్మిత సబర్వాల్ చెప్పడం మహిళకు అవమానకరమని జాతీయ నాయకులు జి. ఝాన్సీ అన్నారు. తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింప చేయడానికి అనేక మార్గాలు ఉండగా మహిళలకు అవమానకరమైన అందాల పోటీలను ఎంచుకోడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ అన్నారు. స్త్రీల శరీరాలను ప్రదర్శన వస్తువుగా మార్చి సామ్రాజ్యవాద మార్కెట్ కు ప్రయోజనాలు చేకూర్చే ఈ పోటీలకు హైదరాబాదు వేదిక కావడం అందరూ వ్యతిరేకించవల్సిన విషయం అని రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ అన్నారు. అనంతరం ఈ సమావేశంలో ఐద్వా అధ్యక్షులు అరుణ జ్యోతి, nfiw రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి, రచయిత్రులు కమల, బండారు విజయ, చైతన్య మహిళా సంఘం నాయకులు జయ, శ్రీదేవి తదితర మహిళా సంఘాల నేతలు పాల్గొని పోటీలను నిలిపివేసేంత వరకు ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు.ఇంకా, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు శాంత, యశోద, , శివాని, వర్షా భార్గవి, అంబిక, ఇప్టు అనురాధ, జర్నలిస్టు సజయ, వసుంధర తదితరులు మాట్లాడుతూ పోటీలను అడ్డుకుందామని, అందుకోసం ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలనీ తెలియజేశారు. చివరగా, విద్యార్థి, యువజన, సాంస్కృతిక సంఘాలతో, కలిసివచ్చే అన్ని ప్రజాసంఘాలతో "మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక" ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని సమావేశంలో తీర్మానించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మహిళల ఆత్మగౌరావాన్ని దెబ్బతీసేరకంగా తెలంగాణ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా అడ్డుకుంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకులు ధృడంగా ప్రకటించారు.

---

## ఘనంగా స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్దేవ్‌ల 94వ వర్ధంతి



**డోన్ ,మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖ్దేవ్ ల వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు, జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు బాబు,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి మాట్లాడుతూ 23 ఏళ్ళ వయసులోనే స్వాతంత్ర్యసమర యోధుడుగా పోరాడి, ఉరికొయ్యను ముద్దాడిన వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. జలియన్ వాలా బాగ్ ఉదంతం తర్వాత భగత్ సింగ్ ఉద్రేకంతో, ఆవేశం తో ఎలాగైనా తెల్ల దొరల పాలన నుండి విముక్తి కావాలని ఆశించి, అనేక కష్టనష్టాలను చవిచూసిన మహనీయుడు భగత్ సింగ్ అని, అలాంటి వారి అడుగు జాడల్లో నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాన్, రవిశేఖర్, సంజీవ రాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రమైన శ్రీశైలం పుణ్యక్షేత్రం



**శ్రీశైలం, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్): :** ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకొని శ్రీశైలంపుణ్యక్షేత్రానికి పెద్ద ఎత్తున భక్తులు పాదయాత్రగా తరలివస్తున్నారు. నల్లమల అటవీ ప్రాంతం గుండాభక్తులు శ్రీగిరికి చేరుకుంటున్నారు. శ్రీశైలంలో ఈనెల 27నుంచి 31 వరకు ఉగాది బ్రహ్మోత్సవాలు నిర్వహించను న్నారు. ఈ ఉత్సవాల్లో అధికంగా కర్ణాటకభక్తులు పాల్గొంటారు. ఏటా అధిక సంఖ్యలో కర్ణాటకవాసులు పాదయాత్రగా రావటం ఆనవాయితీ. తెలుగురాష్ట్రాలతోపాటు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో శ్రీశైలం పుణ్యక్షేత్రం జనసంద్రమైంది. ఆలయంలోని క్యూ కాంప్లెక్సునిండిపోయాయి.

## బనగానపల్లెలో సీఎం రీలిఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**- 36 మంది లబ్ధిదారులకు రూ. 34 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి**



**బనగానపల్లె,మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని.. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రీలిఫ్ ఫండ్) కింద ధరఖాస్తు చేసుకున్న 36 మందికి దాదాపు రూ. 34 లక్షలు మంత్రి చేతులు మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.కష్టకాలంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది, అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి... సందర్భంగా ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రత్యేకంగా అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. దీంతో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.



---

# తూనికల్లో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటా..

**• రైతులను మోసం చేస్తున్న కంపెనీ యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తాం**

**• పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి హామీతో రాస్తారోకో విరమింప చేసిన రైతులు**

**• పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల, మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తూనికలు కొలతలతో రైతులను మోసం చేస్తున్న వే బ్రిడ్జి వారిపై చర్యలు తీసుకొని, నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పర్యటన ముగించుకొని హనుమకొండకు తిరిగి వస్తున్న క్రమంలో దామెర మండలం దుర్గంపేట గ్రామ శివారు సమీపంలోనీ జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ జరిగింది. దీంతో అదే రహదారి నుండి వస్తున్న ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీడ్ మొక్కజొన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే జిల్లా కలెక్టర్, సంబంధిత రెవెన్యూ, పోలీసులు, తూనికలు, కొలతల శాఖ అధికారులతో మాట్లాడి, అధికారులను పిలిపించి,రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు తూనికలు కొలతలతో రైతులను మోసం చేస్తున్న వే బ్రిడ్జి కాంటాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం చేస్తున్న కంపెనీ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, సీడ్ మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.దీంతో స్థానిక రైతులు ఎంఎల్ఏ హామీ మేరకు రాస్తారోకో కార్యక్రమాన్ని విరమించారు.

---

# శివనామ స్మరణతో మార్మోగుతున్న శ్రీగిరులు













**• కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తరలివస్తున్న భక్తులు • కిటకిటలాడుతున్న శ్రీశైలం**

**శ్రీశైలం,మార్చి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**శ్రీశైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం వారాంతపు సెలవు కావటం, ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండటంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. శ్రీగిరులు శివనామ స్మరణతో మార్మోగుతున్నాయి. ఆలయం వద్ద క్యూ కాంప్లెక్స్?లు నిండిపోయాయి శ్రీశైల క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈనెల 27 నుంచి 31 వరకు శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు స్పర్శ దర్శనాలు నిలిపివేయనున్నారు. స్పర్శ దర్శనాలు చేసుకోవాలనుకునే భక్తులు వారం రోజుల ముందు నుంచే శ్రీశైలానికి క్యూ కట్టారు. ఓ వైపు వారాంతాల్లో వచ్చే భక్తులు, మరోవైపు స్పర్శ దర్శనార్థం వచ్చే భక్తులతో శ్రీగిరులు కిక్కిరిసిపోయాయి.

**పాతాళగంగలో పుణ్యస్నానాలు :** ఏటా ఉగాది బ్రహ్మోత్సవాల్లో కన్నడ భక్తులే అధిక సంఖ్యలో పాల్గొంటారు. కర్నాటక నుంచి కర్నూలు, నంద్యాల జిల్లాల మీదుగా నల్లమల అటవీ ప్రాంతం గుండా కాలి నడకన శ్రీశైలం చేరుకుంటారు. భక్తి శ్రద్ధలతో పాదయాత్ర చేస్తారు. వీరి పాదయాత్ర వారం రోజుల ముందు నుంచే ప్రారంభమైంది. కాలి నడక భక్తుల కోసం కైలాసద్వారం – భీముని కొలను మార్గంలో 6 చోట్ల మంచి నీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి దర్శనాల కోసం బారులు తీరారు.

**కిలోమీటర్ల మేర వాహనాలు :** దోర్నాల, తెలంగాణ వైపు నుంచి వందల సంఖ్యలో వాహనాలు రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. శ్రీశైలం ముఖద్వారం నుంచి కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి. భక్తుల తాకిడి ఎక్కువ కావడం వల్లే ట్రాఫిక్ సమస్య తలెత్తినట్లు దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ లో చిక్కుకున్న భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు, క్యూ కాంప్లెక్స్ లు నిండిపోయాయి. అధికారులు అల్పాహారం, మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నారు. మల్లన్న దర్శనానికి 5 గంటలకు పైగా సమయం పడుతుందని వెల్లడించారు.